ఖండోబాదేవత ఆలయంలో పూజలు

ఖండోబాదేవత ఆలయంలో పూజలు చేస్తున్న జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్

ఇంద్రవెల్లి, డిసెంబర్ 15: ధనోరా(బీ) గ్రామంలో నూతనంగా నిర్మించిన ఖండోబాదేవత ఆలయంలో శుక్రవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపనకు జడ్పీచైర్మన్ రాథోడ్ జనార్దన్ హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఖండోబాదేవతను దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

తాంసి, డిసెంబర్ 15: లోక్ సభ ఎన్నికల సమీపిస్తున్నందున శుక్రవారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ లక్ష్మి అధికారులతో కలిసి పరిశీలించారు. కేంద్రాల్లో ఓటర్లకు అన్ని వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట ఆర్ఐ మహేందర్, జూనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర, సర్వేయర్ మనోజ్, రికార్డ్ అసిస్టెంట్ అడెల్లు, ఎంఈవో శ్రీకాంత్ ఉన్నారు.

ప్రతిభా పరీక్షలు విద్యార్థులకు ఉపయోగం

■ డీఈవో రవీందర్‌రెడ్డి

నిర్మల్ అర్బన్ : ప్రశ్న పత్రాలను ఆవిష్కరిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 15 : తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ మండలస్థాయి ప్రతిభా పాటవ పరీక్షలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయని డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో గణిత ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, టీఎంఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెంట అశోక్, రాష్ట్ర కార్యదర్శి నాగుల రవి గౌడ్, విజయ బాస్కర్, మునీందర్ రాజ్ తదితరులున్నారు.

సోన్ ఉన్నత పాఠశాలలో..

సోన్, డిసెంబర్ 15 : సోన్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో గణిత ఫోరం (టీఎంఎఫ్) ఆధ్వర్యంలో మండలస్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రస్తుత కాలంలో గణితం ప్రాముఖ్యత ఎంతో ఉన్నదని మండల నోడల్ అధికారి తొడిశెట్టి పరమేశ్వర్ విద్యార్థులకు సూచించారు. ఇంగ్లిష్ మాధ్యమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సోన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నరసింహ, ప్రసూన, శ్రీనజీర్, తెలుగు మాధ్యమంలో ప్రథమ స్థానంలో కడ్తాల్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రదీప్, ద్వితీయస్థానంలో పాక్‌పట్లకు చెందిన అవెజ్, తృతీయస్థానంలో సోన్ ఉన్నత పాఠశాలకు చెందిన నేహాఫిర్దోజ్ బహుమతులను సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన, వివిధ పాఠశాలల గణిత ఉపాధ్యాయులు తొడిశెట్టి రవికాంత్, రమాదేవి, బాపు, గణేశ్, చంద్రశేఖర్ రావు, కవిత, సౌజన్య, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా అయ్యప్ప స్వామి పడిపూజ

బోథ్, డిసెంబర్ 15: ధన్నూర్ (బీ) గ్రామంలో గురువారం రాత్రి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మహా పడిపూజ కనుల పండువగా జరిగింది. ఆదిలాబాద్‌కు చెందిన మేఘరాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం మొదలైన పూజ అర్ధరాత్రి వరకు కొనసాగింది. కౌఠ (బీ), బోథ్, సొనాల, తేజాపూర్, బజార్‌హత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ తదితర ప్రాంతాల నుంచి అయ్యప్ప దీక్షా పరులు తరలివచ్చారు. గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, దుర్గాదేవి, శివుడు, అయ్యప్ప తదితర దేవతామూర్తులను కొలుస్తూ పాడిన పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. గురుస్వాములు నర్సింహదాస్, కిశోర్‌కుమార్‌రెడ్డి, మేర్గు దత్తు, సదాశివ్ గురుస్వాములు పాల్గొన్నారు.

పడునెట్టాంబడి వెలిగిస్తున్న అయ్యప్పస్వాములు

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

ఇంద్రవెల్లి, డిసెంబర్ 15 : పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సునీల్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 10 మంది వాహనదారులపై కేసు నమోదు చేసి శుక్రవారం ఉట్నూర్ కోర్టుకు తరలించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతగా చూసుకోవాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 15 : విద్యార్థులు పెద్దయ్యాక తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకోవాలని రవి ఉన్నత పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు అన్నారు. నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శిని నగర్ కాలనీలో గల డవ్ వృద్ధాశ్రమాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నేడు పిల్లలు బంధాలు-బాంధవ్యాలు మర్చిపోతున్నారని, పెద్దలకు సరైన గౌరవం ఇవ్వడం లేదన్నారు. అలాంటి వాటిని విద్యార్థులు వీడాలని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

అవిశ్వాస తీర్మానంపై నోటీసులు

సారంగాపూర్, నవంబర్ 15 : సారంగాపూర్ మండల ఉపాధ్యక్షురాలు పతాని రాధ అవిశ్వాసంపై శుక్రవారం నిర్మల్ ఆర్డీవో రత్నకళ్యాణి మండల ప్రజాపరిషత్‌ను సందర్శించి, నోటీసులు జారీ చేశారు. వచ్చే ఏడాది జనవరి 6న మండల ప్రజాపరిషత్‌లో ఎంపీటీసీలను సమావేశ పర్చి, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఎంపీడీవో సరోజకు సూచించారు. ఎంపీటీసీలు హాజరవ్వాలని కోరారు.

దివ్యాంగుల దినోత్సవం

నిర్మల్ టౌన్, డిసెంబర్ 15 : నిర్మల్ జిల్లా బధిరులు (మూగ భాష) ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. దివ్యాంగులకు ప్రత్యేక అవసరాలను ప్రభుత్వం కల్పించాలని జిల్లా, రాష్ట్ర నాయకుడు సాయినాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో బధిరుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

హెచ్ఎం వేతనంలో కోత

■ 'నమస్తే'కథనానికి స్పందన

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 15 : ఖానాపూర్ శాంతినగర్ కాలనీలోని ఒడ్డెవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక ఒక రోజు వేతనంలో కోత విధించినట్లు కాంప్లెక్స్ పీజీ హెచ్ఎం సంధ్యారాణి తెలిపారు. పాఠశాలలో 'సమయ పాలన పాటించని ఉపాధ్యాయులు' అని 'నమస్తే'లో డిసెంబర్ 14న వచ్చిన కథనానికి స్పందన లభించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ ఉన్నాతాధికారుల ఆదేశాలతో సంబంధిత పాఠశాలను కాంప్లెక్స్ పీజీ హెచ్ఎం సంధ్యారాణి సందర్శించారు. హెచ్ఎం రేణుకను విచారించారు.

పాఠశాలలో విచారణ చేస్తున్న కాంప్లెక్స్ హెచ్ఎం సంధ్యారాణి

జిల్లా, మండల విద్యాధికారి ఆదేశాలతో డిసెంబర్ నెల వేతనంలో ఒక రోజు కోత విధించనున్నట్లు తెలిపారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 15 : జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంజ్రత్ ఈశ్వర్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

పెంబి, డిసెంబర్ 15 : ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని మండల ప్రత్యేకాధికారి అంబాజీ సూచించారు. మండలంలోని పెంబి, యాపల్‌గూడ గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఇంకుడుగుంతల నిర్మాణాలు, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

వేసెక్టమీపై అవగాహన

మాట్లాడుతున్న డాక్టర్ హిమబిందు

ఇచ్చోడ, డిసెంబర్ 15 : మండలంలోని నర్సాపూర్(టీ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో పురుషులకు కోత, కుట్టులేని వేసెక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌పై శుక్రవారం ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 28వ తేదీ వరకు పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పురుషులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల ఎంపికకు గ్రామసభ

సొనాల, డిసెంబర్ 15 : సొనాలలో శుక్రవారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. మండల కేంద్రంలో 1265 జాబ్‌కార్డులు కలిగి ఉన్న కూలీలు ఏఏ పనులు చేపడుతారో గ్రామసభలో అడిగి తెలుసుకున్నారు. వారు సూచించిన పనుల వివరాలు నమోదు చేసుకొని తీర్మానం చేశారు. గ్రామ సభలో సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, ఈజీఎస్ టెక్నకల్ అసిస్టెంట్ శ్యామ్ కుమార్, జేపీఎస్ స్వామి, ఎఫ్ఏ అశోక్, శంకర్, జీవన్, సురేశ్ రెడ్డి, వేణు, రవీందర్, రాజన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

భీంపూర్,డిసెంబర్15 : భీంపూర్ పీహెచ్‌సీలో శుక్రవారం ధనోరా వెల్‌నెస్ సెంటర్ పరిధి గర్భిణులకు వైద్య పరీక్షలు చేపి న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో భీంపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి నిఖిల్‌రాజ్, హెచ్ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది పూర్ణిమ, దివ్య, సంధ్యారాణి, సుజాత,విష్ణుకుమార్ పాల్గొన్నారు.